శ్రీయుత గౌరవనీయులైన కార్యదర్శి,
విద్యుత్ నియంత్రణ మండలి,
తెలంగాణ, హైదరాబాద్... గారికి,

తేది : 27-1--2018

నమస్కారములు....

ఆర్యా!

విషయము : డిస్ట్రిబ్యూషన్ మరియు రిటేల్ సప్లయి చేస్తున్న కంపెనీల టారీఫ్ ప్రతిపాదన ఇతర విషయాలపైన అభ్యంతరములు మరియు సలహా గురించి....

సందర్భము : 1. గౌరవనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ వారి తేది : 28-12-2017 బహిరంగ ప్రకటన సందర్భముగా

2. **తమరు నిర్వహించే 2 డిస్కమ్‌ల బహిరంగ విచారణలో నాకు వ్యక్తిగతముగా మాట్లాడదానికై 5 నిమిషాల సమయము ఇవ్వగలరని ప్రార్థన.**

× × ×

1. రాష్ట్ర ప్రభుత్వ ప్రోద్బలంతో వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు, ట్రాన్స్‌మిషన్ కంపెనీకి, జెన్‌కోకు మరియు గౌరవ విద్యుత్ నియంత్రణ మండలి వారికి భారతీయ కిసాన్ సంఘ్ తరపున ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము.

2. 24 గంటలు విద్యుత్ సరఫరాకు సహకరించారన్న కారణంతో విద్యుత్ రంగ ఉద్యోగస్తులందరికీ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ఇంక్రిమెంట్ ఇచ్చారు. భారతీయ కిసాన్ సంఘ్ విద్యుత్ ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ వారి సేవలకు ప్రతిఫలం వచ్చిన కారణంగా రెట్టింపు ఉత్సాహంతో వినియోగదారులకు సేవలు చేస్తారని ఆశిస్తున్నాము.

3. ఎన్.పి.డి.సి.ఎల్. పరిధిలోని మెట్‌పల్లి మండలం విద్యుత్ అధికారులు / ఉద్యోగులు రైతాంగాన్ని గతంలో మాదిరిగా డబ్బు కొరకు వేధించడం లేదు. డబ్బులు తీసుకోకుండా అన్ని పనులు ఉచితంగా చేస్తున్నారు. వారికి, వారిని కార్యోన్ముఖులను గావించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మెట్‌పల్లి మండలం విద్యుత్ విషయంలో అవినీతి రహిత మండలంగా భారతీయ కిసాన్‌సంఘ్ (డిక్లేర్) సగర్వంగా ప్రకటిస్తూ రాష్ట్రమంతటా దానిని విస్తరించాలని అందరు అధికారులను భారతీయ కిసాన్ సంఘ్ కోరుతున్నది.

4. వ్యవసాయ దారుల కొత్త సర్వీసులు కొరకు అర్జీ పెట్టుకున్నప్పుడు డిస్కమ్ వారు సాంక్షన్ ఇచ్చి తత్ సంబంధిత మెటీరియల్ పూర్తిగా ఇవ్వకుండా కొంత సామానును రైతు వినియోగదారులనే కొనుక్కోమని చెప్తున్నారు. రైతులు అట్టిసామానును కొనుక్కొంటున్నారు. స్తంభాలు (పోల్‌లు) పాతడానికి గుంతలు తవ్వుకోవడం, డిస్కమ్ వారు ఇచ్చిన సామానును తమ స్వంత రవాణా ద్వారా తీసుకొచ్చుకోవడం వాటి ఎరెక్షన్‌కూడా రైతులే స్వతంత్రంగా చేసుకోవడం జరుగుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను కూడా రైతులే నిర్మించుకోవడం జరుగుతుంది. వీటన్నింటికీ బిల్లులు కాంట్రాక్టర్‌లకు ఇస్తున్నారని స్వయాన ముఖ్యమంత్రి గారు గజ్వేల్‌లో చేసిన సమీక్ష సమావేశంలో సంబంధిత సర్పంచ్‌లు ఆరోపించడం జరిగింది. అట్టి సమావేశంలో సంబంధిత ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. ఇదే విషయాన్ని భారతీయ కిసాన్ సంఘ్ గత కొన్ని సంవత్సరాలుగా చెబుతూ వస్తున్నది. దీనిని నివారించదానికి కొత్త సర్వీసుకు సంబంధించిన వినియోగదారునికి వారి సర్వీసును ఏర్పరచడానికి పెట్టే సామాను తమరు అందులో ఏ సామాను ఇస్తారు, వినియోగదారుడు ఏఏ సామాను కొనుగోలు చేసి తీసుకురావాలి. ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెలు లాంటివి రైతు నిర్మించుకోవాలా లేక డిస్కమ్ నిర్మిస్తుందా, పోల్ పాతే గుంతలు ఎవరు తవ్వాలి, పోల్స్ ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ రైతు వినియోగదారులు గాయపడ్డ, చనిపోయిన సందర్భాలు కూడా గతంలో తమరి దృష్టికి తీసుకువచ్చినాము. దానిపై చర్యలు తీసుకున్న వివరాలు తెలియజేయాలి. ప్రతి వినియోగదారునికి సాంక్షన్ కాపీతో పాటు సాంక్షన్ అయిన మెటీరియల్ మరియు చేయబోయే సేవలను ఉత్తరం ద్వారా తెలియజేయాలి. సర్వీసు రిలీజు అయిన తర్వాత ఎంత సామాను వాడినారు ఏ యే సేవలను చేసినారో తిరిగి ఉత్తరం ద్వారా వినియోగదారునికి తెలియజేయాలి. ప్రభుత్వం / డిస్కం వినియోగదారుని

కొరకు ఖర్చు చేసినది అర్థం అయి వినియోగదారులు ప్రభుత్వానికి / డిస్కమ్‌లకు (లాయల్) కృతజ్ఞతగా ఉంటారు. దీని వల్ల డిస్కమ్ కొనుగోలు చేసిన సామాను వృధా మరియు దుర్వినియోగం కాకుండా ఉండే అవకాశం ఉంది. ఎ.పి.ఎస్.ఇ.బి. కాలం నాటి విధానాలనే పాటించడం ద్వారా నష్టాలు అధికమయ్యే అవకాశం కూడా ఉంది.

5. రెండు డిస్కమ్‌లకు సంబంధించిన టోల్‌ఫ్రీ నెంబర్ 18004253600 మరియు 18004250028 నెంబర్‌ల ప్రచారము చేయడం లేదు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ పైన మరియు ప్రతి గ్రామంలో బిల్ కలెక్షన్ చేసే స్థలం వద్ద వ్రాయించే ఏర్పాటు చేయాలి. బిల్‌కు వెనుక కూడా ప్రింట్ చేయాలి. విద్యుత్ నియంత్రిక విఫలం చెంది సరఫరాలో అంతరాయం చెందినప్పుడు టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు వచ్చేటట్లుగా ప్రయత్నించి ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదు నెంబర్ కేటాయించి అది పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షణ జరిపి గ్రామీణ విద్యుత్ వినియోగదారులకు సౌకర్యం కల్పించాలి.

6. విద్యుత్ నియంత్రిక (డి.టి.ఆర్.) విఫలం అయితే తిరిగి పునరుద్ధరించే సమయాన్ని 48 గంటల నుండి 12 గంటలు చేయాలి. గ్రామీణ రోడ్లు మెరుగు పడినందున మరియు సమాచార వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చి దూరవాణి అందుబాటులో ఉన్న కారణంగా ఇది సాధ్యపడుతుంది. దాని వల్ల విద్యుత్ షాక్ వల్ల జరిగే దుర్మరణాలు తగ్గే అవకాశం ఉంటుంది. వాట్సప్ ద్వారా అన్ని రకాల కంప్లెంట్ స్వీకరించడానికి వాట్సప్ నెంబర్‌లు కూడా కేటాయించాలి. డిస్కమ్ వారు అదనపు డి.టి.ఆర్.లను స్థానికంగా అందుబాటులో ఉంచినారు. కావున 12 గంటలు అనేది సాధ్యమయ్యే పని అని భారతీయ కిసాన్ సంఘ్ భావిస్తోంది.

7. విద్యుత్‌షాక్ వల్ల దుర్మరణం చెందిన బాధిత కుటుంబానికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియాకు అర్హులు అని తెలుపుతూ బాధిత కుటుంబాలకు ఉత్తరం ద్వారా తెలియజేస్తూ సంబంధిత పేపర్‌లు ఏమి కావాలో తెలియజేస్తూ బాధిత కుటుంబాల నుండి అర్జీలు స్వీకరించాలి. దుర్మరణానికి సంబంధిచిన తక్షణ సహాయాన్ని TSERC వారు పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా ఎంత మంది చనిపోయారు ఎంత మందికి ఎక్స్‌గ్రేషియా ముట్టినది అని పర్యవేక్షించాలి.

8. విద్యుత్ షాక్ వల్ల గాయపడ్డ వారికి సంబంధించిన వైద్య ఖర్చుల కొరకు మరియు అతని జీవనోపాధికి డిస్కమ్ ఉద్యోగులు. అవుట్ సోర్సింగ్‌లే కాకుండా ప్రైవేటుగా కొంతమంది కార్మికులచే, రైతులచే విద్యుత్ పనులు చేయించుకునే అలవాటు డిస్కమ్ వర్గాలకు ఉంది. అటువంటి కార్మికుల మరియు రైతులు షాక్‌కు లోనయి గాయపడ్డ సందర్భాలు ఉన్నాయి. వారికి తాత్కాలికంగా కొంత డబ్బు సర్దుబాటు స్థానిక ఉద్యోగులు చేసి తరువాత మీకు సహాయం ఇప్పిస్తామని ఉద్యోగం ఇప్పిస్తామనని నమ్మబలికి సుదీర్ఘకాలం కాలయాపన చేసి మోసగిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులచే పనులు చేయిస్తున్నారనడానికి సాక్ష్యం ఈటీవీలో వార్తలలో కూడా చూపించారు. అవి యూట్యూబ్‌లో వైరల్‌గా మారి అందరికీ చేరింది. ఎన్నో సంవత్సరాలుగా భారతీయ కిసాన్‌సంఘ్ ఈ విషయాన్ని నొక్కి వక్కాణిస్తుంది. కావున షాక్‌వల్ల గాయపడ్డ వారికి ఎక్స్‌గ్రేషియా నిర్ణయించాలి. అమలు చేయాలని గౌరవ కమిషన్‌ను ప్రార్థిస్తున్నాము.

9. హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా జరుగుతున్న దాంట్లో బిల్లింగ్ అయి ఉన్నది ఎంత, నష్ట శాతం ఎంత. దానిని నివారించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? గతంలో భారతీయ కిసాన్ సంఘ్ డిస్కమ్‌ల వారికి ప్రత్యేక ప్యాకేజీని 1 రూ.కి మీటర్ 1 రూ. కి యూనిట్ ధరల అంటి ఇంటెన్సివ్ ఇచ్చి వారిని కూడా అందరు వినియోగ దారులతో కలిపి, సరఫరా నష్టాలు తగ్గించాలి. అక్రమ వాడకం దారుల సమాచారం అందించిన వారికి పారితోషికం ఇస్తూ తరచూ విజిలెన్స్‌దాడులు నిర్వహించాలి. ఆ ప్రాంతంలో పనిచేసే ఉద్యోగస్తులను కూడా బాధ్యులను చేయాలి.

10. మన తెలంగాణ రాష్ట్రంలో గుడుంబా, జూదంలాంటివి అరికట్టబడినవి. అలాగే విద్యుత్ రంగంలో వినియోగ దారుని హక్కులను చట్టాలను ప్రచారం చేసి సిటిజన్ చార్ట్‌ను అమలు చేసి ఈ రంగంలో ఉన్నటువంటి అవినీతిని కూడా అరికట్టాలి. పవర్ పాలసీలో విప్లవాత్మకైన మార్పులు తీసుకువచ్చి కేంద్రం నుండి అవార్డులు గెలిచి గౌరవం పొందడం జరిగింది. విద్యుత్ వినియోగదారుల నుండి చట్ట వ్యతిరేక (అవినీతి సొమ్ము) ఖర్చులు తీసుకోకుండా సేవచేసి విద్యుత్ సరఫరాలో అవినీతి రహిత రాష్ట్రంగా అవార్డు మరియు గౌరవంతో పాటు ప్రజాభిమానాన్ని పొంది రాష్ట్రప్రభుత్వ సమర్థతకు రాష్ట్ర పౌరులుకు కాకుండా దేశ ప్రజలందరి మన్ననలను పొందాలని దానికి భారతీయ కిసాన్‌సంఘ్ అఖిల భారతస్థాయిలో తమ గౌరవం పెంచే బాధ్యతను స్వీకరిస్తుందని తమరి ద్వారా

సంబంధిత అధికారులు తెలియజేస్తున్నాము. ఎన్.పి.డి.సి.ఎల్. మెట్‌పల్లి ~~మరియు ఎస్.పి.డి.సి.ఎల్., మొయినాబాద్, రంగారెడ్డి (దక్షిణ) తదితర~~ ప్రాంతాలలో సత్వర సేవలందిస్తున్నారని తమరికి సవినయంగా విన్నవించుకుంటున్నాను.

11. రాజీవ్‌గాంధీ ఇంటర్ నేషనల్ ఏర్‌పోర్ట్ పరిధిలో ఎన్ని కనెక్షన్‌లు ఉన్నాయి? అవి ఏ క్యాటగిరి కింద చెందినవి తెలియజేయాలి.

గతంలో బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌కు సంబంధించిన కేటగిరిలోనే మొత్తం ఉండేది. గౌరవ ఇ.ఆర్.సి. వారు ఈ విషయం పైన గతంలోనే ఒక ఆర్డర్ ఇచ్చినారు. గత సంవత్సరం నోవాటెల్, ఆమెజాన్ సంస్థలకు హెచ్.టి. 2 క్యాటగిరిలకు మార్చినామని తెలిపారు. మిగతా మద్యం అమ్మే షాపులు, ఇతర షాపుల హోర్టింగ్‌లను వేరు చేయలేదు. వీరందరికీ పేద ప్రజలకు, బస్‌స్టాండ్‌లు, రైల్వేస్టేషన్‌లకు క్యాటగిరిలోనే ఇస్తున్నారు.

దేశంలో జి.ఎం.ఆర్.కు సంబంధించని విమానాశ్రయాలలో ప్రయాణాలకు సంబంధించిన ఇతర ఏర్‌పోర్టులకన్న జి.ఎం.ఆర్. ఎయిర్‌పోర్ట్ చార్జీలు విపరీతంగా ఎక్కువ ఉన్నవి. అతి ఎక్కువ చార్జీలను వసూలు చేసే జి.ఎం.ఆర్. సంస్థకు తక్కువ ధరకే విద్యుత్ విక్రయించారని మా అభిప్రాయమని తమరికి విన్నవించు కుంటున్నాము. జి.ఎం.ఆర్. ఏర్‌పోర్టుకు వెళ్లిన ప్రయాణీకులు తమ వాహనం నుండి దిగడానికి సంబంధించిన సమయాన్ని 5 ని.లుగా నిర్దేశించి అంతకు ఒక నిముషం ఎక్కువయినా పార్కింగ్ చార్జీలుగా 8 ని.ల వరకు 100 రూ.లు అంతకు మించితే 200 రూ.లు ఇంకా ఎక్కువ ఉన్న ఇంత దుర్మార్గంగా ప్రవర్తించే వ్యాపారసంస్థను బస్‌స్టాండ్‌ల, రైల్వేస్టేషన్‌ల కేటగిరి కాకుండా వాటికి తగ్గట్లుగా టారీఫ్‌ను నిర్ణయించి అమలు చేయాలని గౌరవ కమిషన్‌వారిని ప్రార్థిస్తున్నాను.

12. సి.జి.ఆర్.ఎఫ్. వద్దకు వినియోగదారుడు వచ్చి ఫిర్యాదు చేసిన పిదప నియమిత సమయమైన 45 రోజులలో తీర్పు ఇవ్వాలి. ఫిర్యాదుదారుని అర్జీలు 01-04-2017 నుండి 30-12-2017 వరకు వచ్చిన ఫిర్యాదులు ఎన్ని, సకాలంలో తీర్పునిచ్చినది ఎన్ని; కాలాతీతమైనవి ఎన్ని? తీర్పు ఇచ్చి అమలు చేసిన నివేదిక ఇవ్వమని సి.జి.ఆర్.ఎఫ్ వారు అడిగినవి ఎన్ని? డిస్కమ్‌ల వారు సకాలంలో పని పూర్తిచేసి నివేదికలు సమర్థించినవి ఎన్ని? తీర్పును అమలుచేయకుండా ఉన్నది ఎన్ని? వాటిపై తీసుకున్న చర్యలు ఏమిటి? ఎస్.వో.పి. గడువు దాటిన ఫిర్యాదులపై ఎస్.వో.పి.లో ఉన్న ప్రకారంగా (పెనాల్టీలు) అపరాధ రుసుం వేసినవి ఎన్ని? సి.జి.ఆర్.ఎఫ్. వారిగా వివరాలు తెలపాలని గౌరవ ఇ.ఆర్.ఎస్. ద్వారా నివేదిక కోరుతున్నాము.

13. హైటెన్షన్ లైన్‌లు వ్యవసాయ దారుల భూముల నుండి వేయడం జరుగుతుంది. అట్టి లైన్‌ల నిమిత్తము భూసేకరణ జరగడంలో చట్టాలను అమలు పరచడం లేదు. దౌర్జన్యంగా రైతుల భూములను కాంట్రాక్టర్లు మరియు అధికారులు ఆక్రమిస్తున్నారు. పోలీసు వారి మరియు రెవెన్యూ వారిచే కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారు. వే ఆఫ్ రైట్ మరియు టవర్‌కు సంబంధించిన భూసేకరణ విస్తీర్ణములో కూడా జిల్లా జిల్లాకు వ్యత్యాసం ఉంది. గతానికి, ఇప్పటికీ కూడా వ్యత్యాసం ఉంది. భూసేకరణ నోటీసులు ఇవ్వకుండానే నష్టపరిహారం నిర్ణయించకుండానే, నిర్ణయించిన నష్ట పరహారానికి సంబంధించిన పేపర్‌లు ఇవ్వకుండా పట్టా పాస్‌బుక్‌లు, ఆధార్‌కార్డులు, బ్యాంక్ అకౌంట్ నెంబర్‌లు తీసుకొని కాంట్రాక్టర్‌లకు అధికారులకు తోచినంత డబ్బు ఇస్తున్నారు. కలెక్టర్ నష్టపరిహారం ఆర్డర్ మరియు ఆ పైన ఇ.ఆర్.సి. కు అప్పీలు చేసుకోవచ్చనే విషయాన్ని బాధిత రైతాంగానికి తెలపడం లేదు. కేంద్రానికి సంబంధించిన 765 కెవి హైటెన్షన్ లైన్‌ల నష్టపరిహారం రైతాంగానికి గిట్టుబాటు కాకుంటే ఎవరికి అప్పీలు చేసుకోవాలో ఎవరికి తెలియడం లేదు. అట్టి విషయమై టి.ఎస్. ట్రాన్స్‌కో మరియు సెంట్రల్ ట్రాన్స్‌మిషన్‌కు సంబందించి బాధిత రైతాంగానికి వారి హక్కుల గురించి తెలియజేయాలి. గౌరవ టి.ఎస్. ఇ.ఆర్.సి. వారు కేసులు సుమోటోగా నమోదు చేసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ ప్రార్థిస్తున్నది.

Co/y to 1) TSNPDCL
2) TSSPDCL

J. Sri Ranga Rao

సంతకం

Telangana State Electricity Regulatory Commission

పేరు : J. Sri Ranga Rao

ఫోన్ నెం. 9246533243

చిరునామా : 2-2-18/18/7
Flat 303, C24
Sri Lakshmi ...
DD Colony, Hyd-13